క్లుప్తంగా

అప్పన్నకు విశేషంగా నిత్య కల్యాణం



కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి బుధవారం నిత్యకల్యాణం విశేషంగా జరిగింది. ఆలయ కల్యాణ మండపంలో స్వామివారి ఉత్స వమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదే విలను వేదికపై అధిష్ఠింపజేశారు. విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, సంకల్పం, కంకణ ధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగ ళ్యధారణ ఘట్టాలతో కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి శేషవస్త్రాన్ని, ప్రసాదాన్ని అందజేశారు.

చదరంగంతో మేధాశక్తి పెంపు



చదరంగం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

సబ్బవరం : చదరంగం పోటీలతో విద్యార్థుల్లో మేధాశక్తి పెరుగుతుందని సబ్బవరం శాఖా గ్రంథాలయ అధికారి వి.శిరీష తెలిపారు. వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా శాఖా గ్రంథా లయంలో విద్యార్థులకు బుధవారం చదరంగం పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదరంగంతో సునిశిత బుద్ధి సాధ్యమవుతుందన్నారు. వేసవి సెల వుల్లో విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందించేలా ప్రతి రోజూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు.

వేసవి శిబిరంలో నీతి కథలు



విద్యార్థులకు నీతి కథలు బోధిస్తున్న ఉపాధ్యాయులు కామేశ్వరి, ఇందిర

పరవాడ: వాడచీపురుపల్లి శాఖా గ్రంథాలయం లో సమ్మర్ క్యాంపును పురస్కరించుకుని బుధ వారం వేసవి విజ్ఞాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ విజ్ఞాన శిబిరంలో స్థానిక జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు కామేశ్వరి, ఇందిర విద్యార్థుల కు నీతి కథలు, తెలుగు పద్యాలను బోధించా రు. గ్రంథాలయాన్ని వినియోగించుకుని విజ్ఞా నాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులను ఎడ్యుకేషన్ వెల్ఫేర్ కార్యదర్శి వి.అప్ప లరాజు సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యా ర్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్ర మంలో ఇన్‌చార్జ్ గ్రంథాలయ అధికారి వి.అజే య్‌కుమార్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ శానాపతి వసంత

సింహాచలం : 97వ వార్డు పరిధి చినముషిడివా డలోని శ్రీకార్యసిద్ధి పంచముఖ వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేం ద్రాన్ని స్థానిక కార్పొరేటర్ శానాపతి వసంత బుధవారం ప్రారంభించారు. వేసవి దాహార్తిని తీర్చేందుకు ఇలాంటి చలివేంద్రాలు ఎంత గానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమం లో స్థానికులు శానాపతి శంకరరావు, రమణ, కిషోర్, ఆటోస్టాండ్ స్టాఫ్ పాల్గొన్నారు.

18 నుంచి కనకమహాలక్ష్మి ఆలయంలో చీరల వేలం

దాబాగార్డెన్స్: ఉత్తరాంధ్ర కల్పవల్లి, విశాఖ వాసుల ఆరాధ్యదైవం కనకమహాలక్ష్మికి భక్తులు సమర్పించిన చీరలు వేలం వేయనున్నట్లు ఆలయ ఈవో కె. శిరీష బుధవారం ఒక ప్రకట నలో తెలిపారు. ఈ నెల 18 నుంచి 21వరకు రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గం టల వరకు వేలం ఉంటుందన్నారు.

ఆదమరిస్తే అంతే సంగతులు

- సింహగిరి ఘాట్‌రోడ్డులో వాహనాల జోరు
- వేగంతో ప్రమాదాల్ని కొనితెచ్చుకుంటున్నారు



ఎన్టీఆర్ ఘాట్‌వద్ద వద్ద బైక్‌పై కొండ దిగుతూ లోయలో పడ్డ భక్తులు(ఫైల్)



ఘాట్‌రోడ్డు మలుపులో ప్రయాణిస్తున్న వాహనాలు



కొండపైకి వెళ్తున్న ఆర్టీసీ బస్సుకు అడ్డంగా కారు

సింహాచలం : సింహగిరికి గడిచిన కొంతకాలంగా భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఘాట్‌రో డ్డులో రాకపోకలు సాగించే వాహనాలు కూడా అధిక మయ్యాయి. కొందరు వాహనదారులు ఇష్టారాజ్యం గా వాహనాలను నడుపుతున్నారు. మితిమీరిన వేగం, డ్రైవింగ్‌పట్ల అవగాహన లోపం వెరసి ప్రమా దాలను కూడా కొని తెచ్చుకుంటున్నారు. దేవస్థానం అధికారులు, ట్రాఫిక్ పోలీసులు, రవాణాశాఖ అధి కారులు దీన్ని పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

5 కిలో మీటర్లు.. 6 మలుపులు

సింహగిరి ఘాట్‌రోడ్డులో ప్రతిరోజూ వందలాది ద్వి చక్రవాహనాలు, కార్లు, టూరిస్టు జీపులు భక్తులను సింహగిరికి చేరవేస్తుంటాయి. ఆర్టీసీ, దేవస్థానం బస్సులు ఎలానూ ఉన్నాయి. ఐదు కిలోమీటర్లు పొడవు ఉన్న ఘాట్‌రోడ్డులో ఆరు ప్రమాదకర మలు పులు ఉన్నాయి. ఇందులో టోల్‌గేట్ దాటాక ఆంజనే యస్వామి విగ్రహం వద్ద, ఎన్టీఆర్ ఘాట్ వద్ద, మెక్రోటవర్‌కి వెళ్లే రహదారికి సమీపంలో ఉన్న మలుపులు మరింత ప్రమాదకరమైనవి. ఈ మలుపుల వద్ద ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదం తప్పదు. ఘాట్‌రోడ్డులో గంటకు 30 కి.మీ. వేగాన్ని మించరాదని నిబంధన. ముందున్న వాహనాలను ఓవర్‌టేక్ చేయడం అత్యంత ప్రమాద కరం. అయినా కొందరు వాహనదారులు ఇవేవీ పట్టించుకోక ప్రమాదాలకు గురవుతున్నారు.

ఆ కూడలిలో అప్రమత్తం

రెండవ ఘాట్‌రోడ్డు, పాత ఘాట్‌రోడ్డుతో కలిసే ఎన్టీఆర్ ఘాట్‌వద్ద మరింత అప్రమత్తంగా ఉండాలి. కానీ ఇక్కడ వాహనాల రాకపోకలు చూస్తే భయాం దోళనకు గురికాక తప్పదు. పాత ఘాట్‌రోడ్డు, కొత్త ఘాట్‌రోడ్డు నుంచి సింహగిరికి వెళ్లే వాహనాలు ఇక్కడే కలుస్తుంటాయి. కొండ దిగువకి వెళ్లే వాహ నాలు కూడా ఇక్కడ నుంచే డివైడ్ అవుతాయి. దీంతో ఏ వాహనం ఎటు వెళ్తుందో తెలియక కాస్త అయోమ యానికి గురయ్యే పరిస్థితి. ఆదమరిచి డ్రైవింగ్ చేస్తే ప్రమాదాల బారిన పడాల్సిన పరిస్థితి నెలకుంది.

ఘాట్‌రోడ్డు ప్రమాదాల్లో కొన్ని

- ఈ నెల 8న సింహగిరికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఆం జనేయస్వామి విగ్రహం మలుపు తిరిగేటపుడు కారు, ద్విచక్ర వాహనం అడ్డు రాకపోవడంతో, తప్పించబోయి కొండని ఢీకొని వెనక్కి వెళ్లింది. డ్రైవర్ చాకచక్యంతో మెట్ల మార్గానికి ఘాట్‌రోడ్డుకి మధ్యనున్న రైలింగ్‌ని ఢీకొట్టి నిలిచింది.
- 2022 నవంబరు 28న నగరంలోని సీతంపేటకి చెందిన వంకా కాశీబాబు అతని భార్య అమ్మాజీ, మనవరాలు జ్ఞానేశ్వరితో కలిసి ద్విచక్రవాహనంపై కొండ దిగుతుండగా ఎన్టీఆర్ ఘాట్ మలుపు వద్ద రక్షణగోడని ఢీకొట్టి లోయలో పడిపోయారు. ప్రమా దంలో కాశీబాబుకి, అమ్మాజీకి తీవ్ర గాయాల య్యాయి.
- 2015 ఏప్రిల్ 27న ఎన్టీఆర్ ఘాట్ వద్ద జరిగిన ప్రమాదంలో ద్విచక్రవాహనంపై వెళ్తున్న అన్నద మ్ములు చిరంజీవి, నరేష్‌కుమార్ ప్రమాదానికి గురై సంఘటనాస్థలంలోనే మృతి చెందారు.
- సుమారు పదేళ్ల క్రితం దేవస్థానం ఉద్యోగి, అతని కొడుకు బైక్‌పై వెళ్తూ ప్రమాదానికి గురై, కొడుకు మృతి చెందాడు. చిన్నాపెద్దా ప్రమాద సం ఘటనలు ఘాట్ రోడ్డు జరుగుతూనే ఉన్నాయి.

స్పీడ్‌ను అరికట్టాలి



సింహాద్రి అప్పన్న దర్శనానికి రెగ్యులర్‌గా వస్తుంటా. సింహగిరి ఘాట్ రోడ్డులో వాహనాల స్పీడుని అరికట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి. అతి వేగంతో వెళ్లే వాహనాల్ని ప్రత్యక్షంగా చూశా. నా కళ్ల ముందే ఓ ద్విచక్ర వాహనం కారుని ఢీకొంది. స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఘాట్ రోడ్డులో స్పీడ్ పరిమితి మించకుండా, ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలి. ఎక్కడికక్కడ స్పీడ్, కర్వ్ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

– ఈశ్వరరావు, భక్తుడు

అర్హులందరికీ ఇళ్ల పట్టాలు

- ఆర్డీవోకు ఎమ్మెల్యే అదీప్‌రాజ్ సూచన



ఆర్డీవో చిన్నికృష్ణతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

పరవాడ : వెన్నలపాలెం పంచాయతీలో అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను త్వరిత గతిన మం జూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో బి.చి న్నికృష్ణను ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ సూచిం చా రు. వెన్నలపాలెంలో ఇటీవల నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామానికి చెందిన అనేక మంది ఇళ్ల పట్టాలను మంజూరు చేయాలని అభ్యర్థించారు. వీటిపై స్పం దించిన ఎమ్మెల్యే తన క్యాంప్ కార్యాలయంలో ఆర్డీవోతో బుధవారం సమావేశమయ్యారు. గ్రామంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, ఇళ్ల పట్టాలను మంజూ రు చేసేలా చూడాలన్నారు. సమావేశంలో పరవాడ తహసీల్దార్ వి.ప్రకాశరావు, వెన్నలపాలెం సర్పంచ్ వెన్నల అప్పారావు, పెందు ర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి అన్నంరెడ్డి అజేయ్‌రాజ్, నాయకులు వెన్నల సింహాద్రి, పైల రేగారావు పాల్గొన్నారు.

16న మండల సర్వసభ్య సమావేశం

సబ్బవరం : మండల పరిషత్ సర్వసభ్య సమావే శాన్ని ఈ నెల 16న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రమేష్ నాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలి పారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరం లో ఎంపీపీ బోకం సూర్యకుమారి అధ్యక్షతన ఉదయం 10.30 గంటలకు సమావేశం ప్రారంభమ వుతుందన్నారు. సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులతో పాటు ప్రజాప్రతిని ధులు విధిగా హాజరుకావాలని కోరారు.

రాజేష్‌కు ఎమ్మెల్యే అదీప్‌రాజ్ పరామర్శ



పార్టీ నాయకుడు గొర్లి రాజేష్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

సబ్బవరం : ఇటీవల గాయపడిన మండలంలోని నారపాడు శివారు అమ్ములపాలేనికి చెందిన వైఎ స్సార్ సీపీ యువ నాయకుడు గొర్లి రాజేష్‌ను ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ బుధవారం పరామ ర్శించారు. రాజేష్ ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే ఆయన ఆరోగ్య స్థితిని ఆరా తీశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కొటాన రాము, పార్టీ మండల కన్వీనర్ కర్రిబాబు, సీనియర్ నాయకులు సబ్బవ రపు ముత్యాలనాయుడు, సబ్బవరపు నారాయణ మూర్తి, మామిడి కొండాజీ, గొర్లి నూకరాజు, మం డల లక్ష్మణ, సబ్బవరపు నాగభూషణం, కొటాన రమణ, పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు యడ్ల నాయుడు, కోట్ని నాయుడు, జట్టి హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూళ్ల ప్రవేశాల గడువు 15

సబ్బవరం : రానున్న విద్యా సంవత్సరానికి జిల్లా లోని అన్ని ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో 25 శాతం సీట్లను పేద విద్యార్థులకు కేటా యించేందుకు దరఖాస్తుల గడువు 15 వరకు ఉందని మండల విద్యాశాఖాధికారి ఎస్.అప్పలరాజు బుధ వారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా విద్యాశాఖా ధికారి ఎం.వెంకటలక్ష్మమ్మ ఉత్తర్వుల మేరకు రెండో విడతలో భాగంగా విద్యార్థులు తమ సమీపంలోని పాఠశాలల్లో సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చ న్నారు. మండలంలోని పేదలు ఈ అవకాశాన్ని విని యోగించుకుని, తమ పిల్లల వివరాలను ఆన్ లైన్లో నమోదు చేసు కోవాల్సిందిగా కోరారు.

ముత్యాలమ్మ మారువారం పండగ నేడు



పరవాడ : పరవాడ గ్రామ ప్రజల ఆరాధ్యదైవం శ్రీ ముత్యాలమ్మ మారు వారం పండగను గురువారం వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్టు ఉత్సవ కమిటీ ప్రతినిధులు బుధవారం తెలిపారు. అమ్మవారిని దర్శించుకునే భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో షామియానాలు, మంచినీరు, మజ్జిగ, ఉచిత ప్రసాద వితరణ కేంద్రాన్ని సిద్ధం చేసినట్టు వెల్ల డించారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన



గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనలో విద్యార్థులు

సింహాచలం : అడవివరం శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా బుధవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని పుస్తకాలను ఆసక్తిగా తిలకించారు. తమకు నచ్చిన పుస్తకాలను తీసుకుని అక్కడే కూర్చుని చదివారు. ఈ సందర్భం గా గ్రంథాలయాధికారి ఎన్‌వీ నరసింహం మాట్లా డుతూ పుస్తకాలను నేస్తాలుగా చేసుకుంటే అవి మన ల్ని ఉన్నత స్థితికి చేరుస్తాయని విద్యార్థులకు సూచిం చారు. విద్యార్థులకు అవసరమైన విజ్ఞాన, విద్య, నీతి కథలు తదితర అన్ని రకాల పుస్తకాలు గ్రంథాల యంలో అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. కార్యక్ర మంలో విశ్రాంత పాత్రికేయుడు కె.మురళి, తెలుగు ఉపాధ్యాయిని టి.సావిత్రి, ఏపీఎస్ భాను, పాఠకులు మోహన్, చల్లా శంకర్, చిన్మయి తది తరులు పాల్గొన్నారు.

మొబైల్ చలివేంద్రం ప్రారంభం



ప్రహ్లాదపురంలో మొబైల్ చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

సింహాచలం : 93వ వార్డు పరి ధిలోని ప్రహ్లాదపురంలో సత్య సాయి భజన మండలి ఆధ్వ ర్యంలో బుధవారం మొబైల్ చలివేంద్రం ప్రారంభమైంది. ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ దీన్ని ప్రారంభించి పలు వురికి చల్లని తాగునీరు అం దించారు. వేసవి తీవ్రత దృ ష్ట్యా అవసరమైన చోట ప్రజలకు తాగునీరు అందించేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు ఆదిరెడ్డి మురళి, 93వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకుడు దాసరి సత్తిబాబు పాల్గొన్నారు.

'ఉపాధి హామీ బడ్జెట్ పెంచాలి'



ఎంపీడీవో హేమసుందర్రావుకు వినతిపత్రం అందిస్తున్న ఉపాధి కూలీలు

పరవాడ: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకా నికి బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని సీఐటీ యూ డిమాండ్ చేసింది. స్థానిక ఎంపీడీవో కార్యా లయం ఎదుట ఉపాధి కూలీలు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారా యణ మాట్లాడుతూ గడచిన తొమ్మిదేళ్లలో బీజేపీ ప్రభుత్వం రూ.2 లక్షల కోట్ల బడ్జెట్ నుంచి, ఈ ఏడాది రూ.60 వేల కోట్లకు బడ్జెట్ కేటాయింపులు తగ్గించిందని ఆక్షేపించారు. దీంతో ఉపాధి కూలీ లకు శ్రమకు తగ్గ కూలీ అందడం లేదన్నారు. పని దినాలు కూడ తగ్గుతున్నాయని ఆరోపించారు. ఉపాధి హామీ పథకంలో అనేక నిబంధనలు పెట్టి కూలీలను, పనులకు దూరం చేస్తున్నారని పేర్కొ న్నారు. గతంలో పనిముట్లకు అదనంగా డబ్బులు చెల్లించేవారని, ఇపుడు దాంతోపాటు, వేసవి అల వెన్సును కూడా తొలగించడం దారుణమన్నారు. ఉపాధి కూలీలందరికి జాబ్ కార్డులు మంజూరు చేసి, కొలతలతో సంబంధం లేకుండా కనీస కూలీని రూ.600కు, ఏడాదికి 200 రోజుల పనిదినాలు తగ్గ కుండా చూడాలని డిమాండ్ చేశారు. వేసవి ఎండల దృష్ట్యా సమ్మర్ అలవెన్స్, మెడికల్ కిట్లు, తాగునీరు, టెంట్లు తదితర సదుపాయాలను కల్పించాలని ఎం పీడీవో వి.హేమసుందర్రావుకు వినతిపత్రం అందిం చారు. కార్యక్రమంలో సంఘ నాయకులు సీహెచ్ వెంకటలక్ష్మి, పి.భవాని, రెడ్డి ముత్యాలమ్మ, ఆర్. కొండమ్మ, పి.పార్వతి, జయభారతి, నాగమణి, వెం కటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పాలిసెట్



పరీక్ష రాసేందుకు హాజరైన విద్యార్థులు

సింహాచలం : పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం పాలిసెట్ -2023 ప్రశాంతంగా జరిగింది. 500 మంది విద్యార్థులకు గాను 456 మంది పరీక్షకు హాజరైనట్లు ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తెలిపారు. పటిష్ఠ ఏర్పాట్ల మధ్య, విద్యార్థుల్ని తనిఖీలు చేసి, పరీక్ష హాల్లోకి అనుమతించారు.

లావిత డెంటల్ క్లినిక్ ప్రారంభం



క్లినిక్‌లో పూజలు నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు

సింహాచలం : పెందుర్తి ప్రశాంతినగర్లో లావిత మెడికల్ అండ్ డెంటల్ క్లినిక్‌ను డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు బుధవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజలకు అందుబాటులో ఉండేలా ఇక్కడ డెంటల్ క్లినిక్‌ను ఏర్పాటు చేయడం ఆనం దంగా ఉన్నారు. పేద ప్రజలకు సేవ చేయడంలో ఎప్పుడూ ముందుండే క్లినిక్ అధినేత డాక్టర్ నితీష్‌కుమార్‌ను ఆయన అభినందించారు. పెం దుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్‌రాజ్ మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉం చుకుని స్థానిక ప్రజలకు చేరువగా డెంటల్ క్లిని క్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమ న్నారు. కార్యక్రమంలో గొర్లె రామానాయుడు, నక్క కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

డివైడర్‌పైకి దూసుకెళ్లిన కారు



కారుని బయటకు తీస్తున్న జనం

సింహాచలం : పాత గోశాల వద్ద డివైడర్‌పైకి కారు దూసుకెళ్లిన సంఘటన బుధ వారం రాత్రి చోటుచేసుకుంది. సుమారు రాత్రి 8 గంటల సమయంలో అడవి వరం నుంచి వేపగుంట వైపు వెళ్తున్న కారు బీఆర్‌టీఎస్ రోడ్డు ఎంట్రన్స్‌లో డివైడర్‌పైకి దూసుకెళ్లింది. కారులో ఉన్నవారికి ఎలాంటి గాయాలు కాలేదు.

వృద్ధురాలికి ఆశ్రయం



వృద్ధురాలిని ఆశ్రమానికి తరలిస్తున్న మమత

అల్లిపురం: ఒక వృద్ధురాలిని ఎవరో కేజీహెచ్‌లో జాయిన్ చేసి వెళ్లిపో యారు. ఆమె వివరాలు తెలియజేసే పరిస్థితిలో లేదు. ఆమెను తీసుకెళ్లేం దుకు ఎవరూ రాకపోవడంతో మమత చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ఎల్లేటి మమతకు కేజీహెచ్ ఉద్యోగులు సమాచారం అందజేశారు. దీంతో ఆమె వెంటనే స్పందించి కేజీహెచ్ నుంచి వృద్ధురాలిని డిశ్చార్జి చేయించి మన కుటుంబం వృద్ధాశ్రమంలో ఆశ్రయం కల్పించారు.

'ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలి'

కూర్మన్నపాలెం : విశాఖ ఉక్కు కర్మాగారం అమ్మకపు ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు హెచ్చరిం చారు. ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 818వ రోజుకు చేరు కున్నాయి. ఈ దీక్షలో ట్రాఫిక్ విభాగం కార్మికులు పాల్గొని కేంద్ర ప్రభుత్వా నికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశ ప్రజల ఆస్తిని కార్పొరేట్ సంస్థ లకు అమ్మడం అంటే తల్లి పాలు తాగి రొమ్ము గుద్దడమే అవుతుందని విమ ర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన ఆలోచనను వెనక్కి తీసుకో వాలని, లేనిపక్షంలో తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు తదితరులు పాల్గొన్నారు.